"తన్నకు అదో జీవము. ఇంగ్లీషులో "జెల్లీఫిష్" అని అంటారు. ప్రకాశం "తెనుగులో?" తండ్రి "జిల్లిక"

ప్రకాశం "జీవము అయితే కళ్ళు, ముక్కు, కాళ్ళు, కడుపు ఏవీ?" అని అడిగాడు. తండ్రి "దీనికవేమీ ఉండవు" ప్రకాశం "అంచేతే అంత మెత్తగావుంది" అన్నాడు. ప్రకాశం మాట తండ్రి కర్థంగాక "ఎంచేత?" అని అడిగాడు. ప్రకాశం "ఆవేంవుండక సర్వం ఒక్క గుబగుబ కొట్టుకునే గుండెకాయే కాబట్టి ఇదంత మెత్తగావుంది" అంటూ పరిశీలించాడు. "కొట్టుకునే గుండికాయ ఎవరికీ చెందకుండా వుండనేరదు" అని లోలోన యోచిస్తూ తండ్రి "ఇంతకాలానకు కనుక్కొన్నానురా నీద్వారా సముద్రునియొక్క గుండెకాయ! నిజంగా ఎంత మెత్తగా వుందీ!" అని ముట్టుకు చూచాడు. కొడుకు నిర్భయంగా దాన్ని ముట్టుకుచూస్తూ "కాని ఇది కరగదండీ! దేవునిగుండె కరిగినట్టు కరగదండీ! ఇది!" అన్నాడు. తండ్రి "దేవునిగుండె అంటే" అని అడిగాడు. ప్రకాశం "ఆకాశంనుంచి పడే వడగండీ! అమాత్రం మీకు తెలియదండీ! అది కరిగినట్టు మరేమీ కరగవండీ! మీకు తెలియదండీ?" అని అకాశంవంక తన కనులు చెమ్మగిలేటట్టు చూచాడు.

... ... ... ... ...

## హడావిడి బజారే

ఇది నిజంగా జరిగిన సంగతే; కాని పాఠకులు దీన్ని ఒక వార్తగా అందుకుంటే బాగుంటుందని అభిప్రాయం. ఒకవేళ అలా తీసుకోవడానికి వాళ్లకిష్టముండదూ కథగా చదివి ఆనందించవచ్చును. అరే! అప్పుడే నిజం కల్లగా మారిపోయెనే!

నేను ఒక రోజున రాజమార్గాన్ని కాలినడకను వెడుతున్నా! సర్వసాధారణంగా అలాగే చేస్తూంటాను. ఒకటి సిటీబస్సు మీద

గమ్యస్థానం సకాలంలో చేరుకోలేనని—రెండు ప్రపంచధోరణి. నేననుకొన్నంత తబిశీల్వారిగా, మోటారు కారెక్కినా, సైకిలెక్కినా జట్కా ఎక్కినా తెలియదనీ ?

అయినా నా సంగతికంటే ఇతరుల సంగతి ఎక్కువ చెప్పాలని నాకుంది. నేడు అటువంటప్పుడు నా గొడవ పొడిగించడం అప్రస్తుతం. రోడ్డుంట కాలినడకను వెడుతూవుండే వాళ్ళు ఆపైన అనేకంవుంటాయి. 'కారు'కు పెద్ద బ్రేకెయ్యాలి కాని కాలికి చిన్నముల్లు చాలు. ఒక గులకరాయి చాలు, నడకలో 'అమ్మా' అనడానికి, అగి అదేమిటో కనుక్కోవడానికి. అయితే ఒక్కొక్కప్పుడు, తార్రోడ్డు, అది తాజాగాతుడిచిన బాటైనా, ఉత్త రెండెడ్లబండి ఊరికే గూడులేకుండా రణగొణమని ఎదర్నుంచి పోతూవుంటే, ఎదరసైకిలు గణగణ, ఆ వెనుక లారీ మ్రోత కుడిని కుండెడునీళ్లు బుజాన్ని పెట్టుకునిబొళుకుబొళుకుబోయే భువనమోహిని, అడియేందాసోహమ్మ' నేప్రియుడో బడా'అద్మి' ఆమెతో ప్రణయ ప్రసంగము— ఇలాంటివి క్రిక్కిరిసిపోయి మన కాలినడక నెక్కడికక్కడే త్రుంచిపారేస్తాయి. ఎంచిఎంచి అడుగెయ్యాలి !

అలా అడుగేస్తూ నడవడంలో, నాకంటే ఆదాకా వెనకనున్న యిద్దఱు బడిపిల్లలు, చిన్నవాళ్ళు మగపిల్లలు ఒకనికి ఎనిమిదియేళ్ళు, ఒకనికి పదేళ్ళు వుంటాయి. వాళ్ళిద్దఱునాకు అతీతులై ఆ ఉత్తి రెండెడ్లబండిని, వెనుమొసము నుండి ఎక్కబోయేరు. బండివాడు ముందు ఎడ్లవెలుగాలనే-ఆగుండి ఆగుండి! అని కమిచీతో కొడతాడా వెనకాల వీళ్ళను కొడతాడా ?— అప్పటికప్పుడే తన పలకాపుస్తకాలూ బండి మీదపడేయబోయాడు ఎనిమిదేళ్ళవాడు. వాడికి బండి తడిక అందక పలక రోడ్డుమీద పడింది. అరరే! పగలలేదుకదా ?' అని ఆ యిద్దరిలో

ఆ పలకను క్రిందకు తొయ్యబోతే అప్పటికప్పుడే పెద్దవాని బుజా నెక్కి కూర్చున్న చిన్నవాడు "పలక పగిలిందా, ఖరీదు నాలుగు రూపాయలు!" అని బండివాణ్ణి బెదరించాడు. బెదరిస్తూ ఛల్ ఛల్ అన్నాడు. పెద్దవాడు చిన్నవాణ్ణి బండిమీద కూలేస్తూ "ఒరేవ్! బండబ్బీ! వాణ్ణి పడగొట్టావా వాడి పలకేకాకుండా తలకూడా పగిలేని, వాడి తల ఖరీదు పద్నాలుగు రూపాయలు" అంటూ తాను "జయ పరమేశ్వరా!" అని గడుకొయ్య ఎగిరి ఎగిరి పట్టుకొని పైకెగబాకి తోడివాణ్ణి కలుసుకొని నవ్వసాగాడు.

"నా పలక పగలలేదురోయ్! చూడు" అన్నాడు చిన్న వాడు. "పలకెప్పుడూ పగలదు పగిల్తే తలే పగలాలి" అన్నాడు. "నీదా నాదా?" అన్నాడు చిన్నవాడు. మనం బ్రద్దలగొట్టగలిగితే బండబ్బి తల! బండబ్బి బ్రద్దలుకొడితే మన తలలు!" అన్నాడు పెద్దవాడు" దాంతో చిన్నవాడు గంతులేస్తూ మేం పగల గొట్టక మంటూవస్తే బండబ్బీ! నీ ఒక్కడి తలే! నీవు పగలగొట్టమంటూవస్తే మా రెండు తలలూ పగలగొట్టాలి" అన్నాడు. బండి బోల్తాకొడితే మూడూ పగలగలవు అంది నీళ్లుమోసే నీరజాక్షి. "అప్పుడు కుండ పగుల్తుంది" అంటూ బండి, నామె నీళ్ళకుండ అను కుంటుంటే ధబాలున తోలాడు, అదేపరుగున ఆ ఎడ్లూ బండీ!

పాట

నీరజాక్షి బోరగిలబడి వారితోడ తడిసిపోయే!
బాండము మరి బ్రద్దలాయె! బడా ఆద్మీ ప్రియుడుపోయే!
రోడ్డంత 'లారీ' కూసె; వెరీ సారీ! అరే క్యారే హడావిడ్ బజారే!

... ... ... ... ...

## తలక్రిందులు ప్రపంచము

పొలాలమ్మట పోతూవుంటానా,
"ఈ పొలం తమదా? అండీ"

అని "ఇలా ఎందుకు వచ్చేరు?" అని ఇలాటి ప్రశ్నలు వీళ్ళూ వాళ్ళూ వేస్తారు. "ఊరికేనే!" "ఊరికేనే!" అని ఎన్నిమార్లు